



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం, 29 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

ఎన్నికల్లో టిడిపి, జనసేనల సూపర్ సిక్స్ హామీలను

అమలు చేయాలి

- జగన్ బాటలోనే బాబు పాలన
- పహల్గామ్‌లో 26మందిని ఉగ్రవాదులు పొట్టన పెట్టుకోవడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య

వార్త మెయిన్‌లో..

ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

2 లో

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను అలసత్వం చేయకుండా పరిష్కరించాలని జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) యం. వెంకటాద్రి అన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఇంచార్జి ఎస్పీ ఇజి అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిం చారు.

2 లో

పేదోడి ప్రాణం.. ఖరీదెంత.!

వైద్యో నారాయణో హరి.. అనేది నానుడి. గ్రామీణ ప్రాంతాల్లో జ్వరం వచ్చినా చిన్నచిన్న జబ్బులు చేసినా స్థానిక ప్రైవేట్ వైద్యులే చికిత్స చేసి తక్కువ ఖర్చుతో ప్రాణాలను కాపాడేవారు. అందుకే వారిని ప్రజలు దేవుడితో సమానంగా భావించేవారు. కానీ రానురాను ఆ పరిస్థితి మారిపోతోంది. పల్లెలు మారుమూల గ్రామాలే కాకుండా పట్టణ ప్రాంతాల్లోని కొన్ని వీధులే లక్ష్యంగా చేసుకొని మెడికల్ మార్కెటింగ్ వ్యవస్థ మాఫియాలా మారిపోతోంది. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఆర్ఎంపీ, పీఎంపీలను లక్ష్యంగా చేసుకుని ఆఫర్లతో ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఈ ఆఫర్ల మైకంలో పడిన కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు అడ్డదారులు తొక్కుతూ అనైతిక వ్యవహారాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా సామాన్యులు ఆరోగ్యంతో పాటు డబ్బు కూడా నష్టపోతున్నారని పలువురు పెదవి విరుస్తున్నారు.

విశాలాంధ్ర-రాజంపేట

గుట్టుచప్పుడు కాకుండా సెటిల్మెంట్..

ఔషధాలకు పరిమితులు, ఉండే శరీర ప్రతి స్పందనలు తదితర అంశాలపై అవగాహన లేకుండానే ఆర్ఎంపీ, పీఎంపీలు వైద్యసేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భ విచ్ఛిత్తి మాత్రలు అందిస్తున్నారు. దీంతో తీవ్ర రక్తస్రావం జరిగి అనేక మంది అనారోగ్యం భారిన పడుతుండగా, మరికొందరు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఇలాంటి ఘటనలు జిల్లాలో పలు గ్రామీణ ప్రాంతాల్లో వెలుగుచూస్తున్నాయి. ఏదైన అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు గ్రామ స్థాయిలో వాటిని సెటిల్మెంట్ చేస్తూ విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నారు.

- రాజంపేటలో చాప కింద నీరులా..మెడికల్ మాఫియా..
- ఆర్ఎంపీ, పీఎంపీలకు కార్పొరేట్ ఆసుపత్రుల ఆఫర్లు
- కమీషన్ల కోసం సామాన్యులకు అనైతిక పద్ధతులు
- ఆరోగ్యంతోపాటు, ఆర్థికంగా నష్టపోతున్న సామాన్యులు
- కొరవడిన వైద్య, ఆరోగ్యశాఖ నిఘా

ఒకప్పుడు ప్రధాన నగరాలు కేంద్రంగా ఉండే బడా కార్పొరేట్ ఆసుపత్రులు తమకంటూ ప్రత్యేకంగా మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునేది. వివిధ జబ్బులతో బాధ పడేవారిని తమ వద్దకు రిఫర్ చేయాలంటూ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులను కోరేది. అలా ఆసుపత్రుల మధ్య పోటీ పెరిగి చివరకు జిల్లా కేంద్రాల నుంచి గ్రామాల వరకు మెడికల్ మార్కెటింగ్ వ్యవస్థ విస్తరించింది. చిన్న, పెద్ద, కొత్త, పాత తేడా లేకుండా వ్యాధి గ్రస్తులను రిఫర్ చేసిన ఆర్ఎంపీ, పీఎంపీలకు ఆకర్షణీయమైన ఆఫర్లు, ప్యాకేజీలను ప్రైవేట్ ఆసుపత్రులు ప్రకటిస్తున్నాయి. ముఖ్యంగా కడప, తిరుపతి పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులు బంపర్ ఆఫర్లు ఇస్తున్నాయి. ఈ బంపర్ ఆఫర్లు, ప్యాకేజీలు అనేక రకాలుగా ఉంటున్నాయి. ఆర్ఎంపీ, పీఎంపీలు కొందరు పంపిన వారు ఇన్ పేషంట్ గా చేరితే ఆ రోగికి చెల్లించే ఫీజులో 30 శాతం, వివిధ టెస్టులకు సంబంధించి వేసే బిల్లుల్లో 50 శాతం వరకు చెల్లిస్తున్నట్లు సమాచారం. కొన్ని కొత్త ఆసుపత్రులు అయితే నిలదొక్కుకునేందుకు ఔట్పేషంట్ విభాగంలోనూ ఆఫర్లు అందిస్తున్నాయి. ఒక నిర్ణీత సమయంలో లక్ష్యానికి మించి రోగులను రిఫర్ చేసినట్లయితే విదేశాలకు టూర్లను కూడా ఆఫర్ చేస్తున్నారని సమాచారం.

2 లో

కాషాయీకరణ విద్యకు వ్యతిరేకంగా విద్యార్థులు

పోరాటాలకు సిద్ధం కావాలి

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపు

వార్త మెయిన్‌లో..

గడ్డివాములో మగ శిశువు లభ్యం

- వెంటనే స్పందించిన సూపర్‌వైజర్ సరస్వతి

విశాలాంధ్ర-వీరబల్లి: మండలంలోని దిగువరాచపల్లి పంచాయితీ పెద్ద హరిజనవాడ సమీపంలో గంగమ్మ గుడి దగ్గర గడ్డివాములో ఆదివారం మగ శిశువు లభ్య మైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరా లు ఇలా ఉన్నాయి. ఆదివారం ఉదయం 8గంటల సమయంలో వీర నాగయ్య అనే వ్యక్తి తమ గడ్డివాము దగ్గరికి వెళ్లి గడ్డి కోస్తుండగా మగశిశువు కొద్దిగా ఏడుపులు రావడంతో వెంటనే వీరినాగయ్య బిడ్డను గ్రామంలోకి తీసుకొచ్చి పలువురికి చూపించాడు. అదే గ్రామంలో ఉండే

2 లో

ఆటో లారీ ఢీ.. ఇద్దరు మృతి

- ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలంలోని అనంతరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని గుండాలేరు బ్రిడ్జి వద్ద సోమవారం ఉదయం నాలుగున్నర గంటల ప్రాంతంలో ఆటో లారీ ఢీకొని ఇద్దరు అక్కడక్కడే మృతి చెందారు. ఒకరి పరిస్థితి విషమం ఉంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నందలూరు మండలంలోని అరవపల్లి గాంధీనగర్‌కు చెందిన జహరాబి పఠాన్, సోహెల్ పఠాన్, సాహిదా పఠాన్, పహరానా పఠాన్, షేక్ రహిముల్లా మొత్తం ఐదు మంది నందలూరు అరవపల్లి గాంధీనగర్ నుండి సోమవారం ఉదయాన్నే తిరుపతికి బయలుదేరారు. అనంతరాజుపేట గ్రామపంచాయితీ పరిధిలోని గుండాలేరు బ్రిడ్జి వద్దకు రాగానే దురదృష్టం వెంటాడి ఆటో లారీ ఢీ కొని జహరాబి పఠాన్ (60), సోహెల్ పఠాన్ (16) ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. సాహిదా పఠాన్ (38) కు బలమైన

2 లో

దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తాం

- ఎమ్మెల్యే పుట్టా

2 లో

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం బ్రహ్మంగారి మఠం మండల పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ భూత భవిష్యత్ వర్తకాలాన్ని భక్తులకు తెలియజేసిన మహా కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్ర వారి ఆయన

పేదోడి ప్రాణం.. ఖరీదెంత.!

అమలు కాని నిబంధనలు..

నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స వరకే పరిమితం కావాలి. సర్టిఫైడ్ డాక్టర్ సూచించిన ప్రిస్క్రిప్షన్ ఆధారంగా సెలెన్ పెట్టడం, మందులు ఇవ్వడం, ఇంజెక్షన్ వేయడం వంటి సేవలు చేయవచ్చు. నేరుగా పరీక్షించడం, రోగ నిర్ధారణ చేయడం మందులు ఇవ్వడం చేయకూడదు. కానీ ఈ నిబంధన అమలు కావడం లేదు. అయితే ఇదే సమయంలో తక్షణ వైద్య సేవలు అందించే వారిగా ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రజల మనస్సును గెలిచుకుంటున్నారు. దీంతో ఆర్ఎంపీ, పీఎంపీలు తమ సామర్థ్యానికి మించి వైద్యసేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలకు చేటు తెస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఈ తరహా ఘటనలు అధికంగా చోటు చేసుకుంటున్నాయి.

అవసరం లేకున్నా.. కార్పొరేట్‌కు రిఫర్..

ప్రైవేట్ ఆసుపత్రుల మార్కెటింగ్ విభాగాలు అందిస్తున్న ఆఫర్ల మైకంలో ఉంటున్న ఆర్ఎంపీ, పీఎంపీలు నైతికంగా దిగజారిపోతున్నారనే ఆరో పణలు వస్తున్నాయి. వైద్యసేవల కోసం తమ వద్దకు వచ్చే వారిని అవసరం లేకున్నా ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. ఎక్కువ మొత్తంలో కమీషన్లు వచ్చేందుకు అవసరం లేకపోయినా వివిధ పరీక్షలు, అధిక మందులు రాయాలంటూ ఆర్ఎంపీలు, పీఎంపీ లు ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. తాము చెప్పినట్లు అధికంగా టెస్టులు మందులు రాయకపోతే మరో ఆసుపత్రికి రిఫర్ చేస్తామని శాసించే స్థాయికి ఆర్ఎంపీలు, పీఎంపీలు చేరుతున్నారని పలు ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు సైతం చెబుతున్నారు. అయితే ప్రభుత్వపరంగా ఆసుపత్రుల మార్కెటింగ్, రిఫర్ చేసే పద్ధతుల నివారణకు ఎటువంటి నిబంధనలు లేవు. ఆసుపత్రులపై వైద్యఆరోగ్యశాఖ మరింత నిఘా పెట్టి మెడికల్ మాఫియాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

సమరయోధులకు తప్పని ఫ్లెక్సీల బెడద

- ప్రచారార్బాటంలో మహనీయులను మరచిన పాఠశాల యాజమాన్యం
- విగ్రహాలను ఫ్లెక్సీలతో చుట్టేసిన వైనం

విశాలాంధ్ర-ఖాజీపేట: మండల కేంద్రమైన ఖాజీపేట బస్టాండ్ కూడలిలో గల మహనీయులకు ఫ్లెక్సీల బెడద తప్పలేదు ప్రచారార్బాటంలో మహనీయులను మరచిన పాఠశాల యాజమాన్యం పాఠశాల ప్రచారం కోసం, అభివృద్ధి కోసం మహాత్మా గాంధీ మరియు పొట్టి శ్రీరాములు విగ్రహాలకు చుట్టూ ఫ్లెక్సీలు కట్టి ప్రచారం నిర్వహిస్తున్నారు. తొలగించాల్సిన పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ ను కూడా ఖాజీపేటకు చెందిన ఒక ప్రైవేటు విద్యాసంస్థ ఫ్లెక్సీలతో నింపి ప్రచారం నిర్వహిస్తుంది. జాతిపిత మహాత్మా గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాలను కనిపించకుండా పూర్తిగా ఫ్లెక్సీలతో నింపడంతో చూస్తున్న ప్రజల సైతం ఏం ప్రచారార్బాటం అనుకుంటూ విస్తుపోతున్నారు. పంచాయతీ సిబ్బంది గమనిస్తున్న కూడా వీటిని తొలగించకపోవడం ఖాజీపేటలో ప్రశ్నార్థకం గా మారింది. ఇప్పటికైనా పంచాయతీ సిబ్బంది మేలుకొని తొలగించాలని ఖాజీపేట ప్రజలు కోరుకుంటున్నారు.

పాకిస్థాన్ ఉగ్రవాదం నశించాలి: జర్నలిస్టులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: పాకిస్థాన్ ఉగ్రవాదం నశించాలన్న జర్నలిస్టుల నినాదం కోడూరు టౌన్ లో మార్మోగిపోయింది. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి సోమవారం సాయంత్రం టోల్ గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ ప్రాంగణం అంత దద్దరిల్లి పోయింది. కొవ్వత్తులు వెలిగించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కిరాతకంగా హత్యాకాండ సాగిస్తున్న ముష్కరులను కేంద్రం కఠినంగా శిక్షించి భాధితులకు న్యాయం చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ప్రింట్ మీడియా పాత్రికేయులు సుగవాసి రాజశేఖర్, వంకర

సుబ్రమణ్యం, ముక్కర వేణుగోపాల్ చౌదరి, ముద్దలూరు శ్రీనివాసరాజు, మలిశెట్టి బాలాజీ, సిహెచ్ వెంకటరమణ, ఇర్ఫాన్ పఠాన్, బైసాని కిరణ్, సింగమాల వెంకటేష్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు లింగాల రమేష్ బాబు, రమణ, పంద్రా ప్రసాద్, నాగేంద్ర, పులి వెంకటేష్, వల్లి, గుండాల రవి, వల్లెపు రెడ్డెయ్య, వాక్కల్ల నరసింహప్రసాద్ తదితరులు పాల్గొని తీవ్ర నిరసన తెలిపారు.

ఆంధ్రుల అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ వర్ధంతి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నమో రామచంద్రా అన్నవారి ఆకలి తీర్చిన మహా ఇల్లాలు ఆంధ్రుల అన్నపూర్ణాదేవి అంటూ డొక్కా సీతమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. అదేవిధంగా గతంలో ఆమె బయట ప్రపంచానికి తెలియకముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి వర్యులు మరియు జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆమె పేరు మీద ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేపట్టి యావత్ ప్రపంచానికి తెలియజేశారు. ప్రస్తుతం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆమె పేరిట స్కూళ్లలో మరియు కాలేజీలలో మధ్యాహ్నం నాణ్యమైన భోజనం పథకం ద్వారా అమలు చేసి ఆమె గతంలో చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని రానున్న భావితరాల వారికి కూడా తెలియచేయలనే ఉద్దేశ్యంతో అటువంటి మహానుభావురాలి స్ఫూర్తిని సంకల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సాధికార సమితి పాలఏకరి రాష్ట్ర కన్వీనర్ శివప్రసాద్ నాయుడు, జనసేన నాయకులు బుద్దా నాగభూషణం, జి. రెడ్డిప్రసాద్ నాయుడు,చిన్నారి జయరామ్,బులెట్ విజయ్,పగడాల రాజేష్, జట్టి వెంకటేష్ జనసైనికులు శ్రీకాంత్, అఖి,సాయి, పార్థసారథి, రమేష్,శివ,బాను, ప్రకాష్, కూటమి శ్రేణులు ,ఎం రమణారెడ్డి, కిషోర్ బాబు, రాజబాబు నాయుడు, డి. రమణారెడ్డి,వేడుక చలపతి తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాములో మగ శిశువు లభ్యం

మొదటి పేజీ తరువాయి

అంగన్వాడి టీచర్ సూపర్‌వైజర్ సరస్వతికి విషయాన్ని తెలపగానే వెంటనే సూపర్వైజర్ సంఘటనా స్థలానికి చేరుకుని శిశువును, డాక్టర్ వైద్యం కోసం రాయచోటికి తీసుకెళ్లి మగ శిశువు ఆరోగ్యంగా ఉన్నాడని డాక్టర్ తెలపడంతో తిరిగి తన గ్రామానికి తీసుకవచ్చారు. ఎవరో తల్లి ప్రసవించి అక్కడ వదిలేసి నట్లు గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు అంగనవాడీ సూపర్‌వైజర్ సరస్వతమ్మ ఐసిడిఎస్ అధికారులకు సమాచారాన్ని చేరవేసింది. సోమవారం మగ శిశువును స్వాధీనం చేసుకున్న అధికారులు రాయచోటి ఐసిడిఎస్ కార్యాలయానికి తీసుకెళ్లడం జరిగింది.

ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను, ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్ డిసి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. వచ్చిన సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని అదనపు ఎస్పీ తెలిపారు.

దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తాం

మొదటి పేజీ తరువాయి

మండలంలో ఉండడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన శిష్యుడైన సిద్దేశ్వములవారి ఆలయాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని త్వరలో బ్రహ్మంగారి ఆలయాన్ని పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు తన కృషి చేస్తానని ఐదు రోడ్లు కోడలినందు బ్రహ్మంగారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి చుట్టూ లైటింగ్ మధ్యలో మంచి పూల మొక్కలు ఏర్పాటు చేయాలని ఆయన ఆయన తెలిపారు. ఇప్పటికే ఆలయం అభివృద్ధికి ప్రజలు అధికారులు సహకరిస్తున్నారని కొంతమంది ఆలయం అభివృద్ధికి ఆటంకాలు కల్పిస్తూ ఇబ్బంది చేస్తున్నారని భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని భక్తులు గమనించుకోవాలని వారు తెలిపారు. బ్రహ్మంగారి ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ప్రత్యేకంగా వసతులు ఏర్పాటు చేసి స్వాముల వారి ఉత్సవాలను విజయవంతంగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, బద్వేల్ ఆర్డిఓ, చంద్రమోహన్ బ్రహ్మంగారిమఠం, రెవిన్యూ అధికారులతో ఆలయ ఫిట్ పర్సన్, శంకర్ బాలాజీ ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలుగుదేశం పార్టీ, అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి యల్లటూరి సాంబశివరెడ్డి పూజా శివ యాదవ్ మైదుకూరు దువ్వూరు ఖాజీపేట చేపట్టి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో లారీ ఢీ.. ఇద్దరు మృతి

మొదటి పేజీ తరువాయి

దెబ్బలు తగలడం వలన ఆమె పరిస్థితి విషమంగా మారడంతో అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ఇద్దరు పరహానా పఠాన్,ఆటో డ్రైవర్ షేక్ రహిముల్లా కోడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ తెలిపారు.ప్రమాద సంఘటన జరిగి విషయం తెలుసుకున్న ఎస్ఐ గొంధిపల్లి నవీన్ బాబు, కానిస్టేబుల్స్ తో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి వివరాలు సేకరించి గాయాలతో ఇబ్బందులు పడుతున్న వారిని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రులకు తరలించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.జాతీయ రహదారిలో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా క్రమబద్ధీకరించామన్నారు.

అగ్నిప్రమాదం వల్ల ఆస్తి నష్టం

- జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి బసిరెడ్డి

.విశాలాంధ్ర-కడప: కడప పట్టణము చిన్న చౌకు, సుజుకి షోరూం ఎదురుగా రామ చంద్రకు చెందిన ఒక టీ స్టాల్ అగ్ని ప్రమాదానికి గురి అయినదని జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి బసిరెడ్డి పేర్కొన్నారు. కడప అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదాన్ని పూర్తిగా నివారించడం అయినది. టీ స్టాల్ నందు కుర్చీలు ,టేబుల్స్, ఫ్యాన్లు మొదలగు సామాగ్రి కాలి నష్టం జరిగినది ఈ అగ్ని ప్రమాదానికి కారణము కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని



ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ అగ్ని ప్రమాదం వల్ల సుమారు నాలుగు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు యజమాని తెలియజేయ డమైనది.

ఆ రోజులే బాగుండేవి

• బొంగరాలు, గోళీలు, ఆనందం కోల్పోతున్న నేటి తరం

బొంగరాలు, గోళీలు - ఒకప్పటి ఆనందం

పల్లెటూరి బడి ముందరి ఆట స్థలంలో, సాయంత్రం అయితే చాలు, పిల్లలు గుండెలు విరిచేలా ఆడుకునేవారు. బొంగరం తిప్పడానికి జాటీని చుట్టుతూ, దాన్ని నేలపై విసిరి ఎక్కువ సేపు తిరిగేలా చేయడానికి పిల్లలు పోటీపడేవారు. గోళీల ఆటలో గురి చూసి కొట్టడం, స్నేహితులతో ఆనందంగా నవ్వుకోవడంఇవన్నీ పిల్లలకు శారీరక వ్యాయామంతో పాటు సామాజిక నైపుణ్యాలను నేర్పేవి. ఈ ఆటలు కేవలం ఆటలు మాత్రమే కాదుబీ అవి స్నేహ బంధాలను బలపరిచే, ఓర్పును, దృష్టిని, సమన్వయాన్ని పెంపొందించే పాఠశాలలు.

ఒకప్పుడు, వేసవి సెలవులు అంటే పల్లెటూరి వీధుల్లో పిల్లల ఆటల హడావిడి, బొంగరాల చప్పుడు, గోళీల కిలకిల సౌందర్యం. మామిడి చెట్ల వేపచెట్ల నీడలో, గుండ్రని గీతలో బొంగరాలు తిప్పుతూ, గోళీలను గురిపెట్టి కొట్టే పిల్లల ఆనందం అంతా ఇంతా కాదు. ఆ ఆటలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదుబీ అవి పిల్లలను శారీరకంగా చురుకుగా, మానసికంగా ఉత్సాహంగా, సామాజికంగా కలుపుగోలుగా తీర్చిదిద్దేవి. కానీ, ఈ రోజు ఆ చిత్రం పూర్తిగా మారిపోయింది. స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్‌లు నేటి తరం పిల్లల బాల్యాన్ని ఆక్రమించాయి.

విశాలాంధ్ర-లింగాల

స్మార్ట్‌ఫోన్‌ల ఆక్రమణ

ఈ రోజు, పిల్లల చేతిలో బొంగరం జాటీ లేదా గోళీల సంచి కనిపించడం అరుదు. బదులుగా, స్మార్ట్‌ఫోన్‌లు వారి ప్రపంచాన్ని ఆక్రమించాయి. ఆన్‌లైన్ గేమ్‌లు, సోషల్ మీడియా యాప్‌లు పిల్లలను గంటల తరబడి ఒకే చోట కూర్చోబెట్టాయి. ఈ గేమ్‌లు రంగురంగుల గ్రాఫిక్స్‌తో ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, అవి పిల్లల మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అధిక స్క్రీన్ టైమ్ వల్ల కంటి సమస్యలు, ఒత్తిడి, నిద్రలేమి, ఏకాంతం మనసికరుగ్మతలు వంటి సమస్యలు చిన్నపిల్లల్లో పెరుగుతున్నాయి. సోషల్ మీడియాలో లైక్‌లు, కామెంట్‌ల కోసం పోటీపడుతూ, పిల్లలు తమ స్నేహితులతో నిజమైన బంధాన్ని కోల్పోతున్నారు.

నష్టం ఎంత..?

ఒకప్పుడు బొంగరాల ఆటలో ఓడినా, గెలిచినా పిల్లలు నవ్వుకునేవారు. ఆ ఆటలు వారిలో సహనాన్ని, ఓటమిని ధైర్యంగా ఎదుర్కొనే తత్వాన్ని నేర్పాయి. కానీ, ఆన్‌లైన్ గేమ్‌లు ఒక్కోసారి విపరీతమైన ఒత్తిడిని, ఆందోళనను కలిగిస్తాయి. గేమ్‌లో ఓడిపోతే కోపం, విజయం కోసం అనవసర ఖర్చులు చేయడం వంటివి పిల్లల మానసిక స్థితిని దెబ్బతీస్తున్నాయి. వారిలో ఆత్మస్థైర్యాన్ని క్షీనింపచేస్తున్నాయి .శారీరక వ్యాయామం లేకపోవడం వల్ల ఊబకాయం, బలహీనత వంటి సమస్యలు కూడా పెరుగుతున్నాయి. బొంగరం తిరిగే చప్పుడు, గోళీలు గురిపెట్టే ఉత్సాహంఇవి కేవలం ఆటలు కాదుబీ అవి బాల్యాన్ని అందంగా మలిచే జ్ఞాపకాలు. స్మార్ట్‌ఫోన్‌ల గిలక్కాయల మధ్య ఈ తరం బాల్యం ఆనందాన్ని కోల్పోతున్నారు.

అద్భుత రాజధాని నిర్మాణం

- జూన్, జూలైలో ప్రధానమంత్రి పర్యటన
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అద్భుత నిర్మాణం కొనసాగుతూ ఉందని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ద్వారకా నగర్ లోని వారి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలి కాన్ఫరెన్స్ ద్వారా వివిధ కార్యక్రమాలను తమకు వివరించాలని తెలిపారు. జూన్, జూలైలో రాయలసీమలో ప్రధానమంత్రి పర్యటించి పలు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దశ దశలవారీగా హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. కొప్పర్తి లోనే ఎం ఎస్ ఎం ఈ ఎక్కడికి తరలి వెళ్లలేదని చెప్పారు. వైసిపి విమర్శల్లో వాస్తవాలు లేవని పేర్కొన్నారు. మద్యం కుంభకోణంలో రూ.3 వేల కోట్ల పైచిలుకు అవినీతి చోటు చేసుకుందని తెలిపారు. భూములు, ఇసుక, ప్రభుత్వ సంపదను కొల్లగొట్టారని విమర్శించారు. కుంభకోణాలు బయటపడే కొద్దీ జగన్ కనపడడం లేదని చెప్పారు. ఉనికి కోసం

ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని పేర్కొన్నారు. జూన్లో తల్లికి వందనం అమలు చేస్తామని సీఎం చెప్పినట్లు వివరించారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి ఒప్పందాలు కుదుర్చుకుంటూ ఉన్నారని చెప్పారు. ఐదు సంవత్సరాలలో అవినీతి, పది నెలలలో అభివృద్ధి పై ప్రజలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. కొప్పర్తిని ఇండస్ట్రియల్ హబ్బుగా తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. బుగ్గ వంక ప్రక్షాళనానికి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఐటీ పార్కుకు 10 ఎకరాలు కేటాయించారని తెలిపారు. కొప్పర్తిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ త్వరలో ప్రారంభమవుతుందని చెప్పారు. షామీరియా మసీదు వద్ద, లా కాలేజీ వద్ద బుగ్గ వంక పై బ్రిడ్జిలు నిర్మిస్తామని పేర్కొన్నారు. మన కడప-స్వచ్ఛ కడపకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. క్లీన్ కడపను సాధిస్తామని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించామని గుర్తు చేశారు. జిల్లా అభివృద్ధిలో కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్ కీలక భూమిక పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కలెక్టర్ సార్.. మాపై కరుణ చూపండి.!

- పొలాల వద్దకు వెళ్లేందుకు దారి లేక తీవ్ర ఇబ్బందులు

విశాలాంధ్ర-రాజంపేట: కలెక్టర్ సార్.. మా పై కరుణ చూపండి అంటూ రాజంపేట మం డల కేంద్రంలోని కూచివారి పల్లిలో ఉన్నటు వంటి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలం నుండి పొలాల వద్దకు వెళ్లే ందుకు దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామన్నారు. వివరాల్లోకి వెళితే రాజంపేట మండలం కుచివారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 381/3 381/5 381/8 381/9 381/10 మరియు ఇతరు లకు సంబంధించిన సుమారు 20 ఎకరాల పైన భూమి ఉందని,గత 100 సంవత్సరాల నుంచి ప్రధాన రహదారుల నుండి శ్రీనివా సులు నాయుడు పొలం అనుకుని రాస్తా ద్వా రా వెళ్లి పొలాలకు నీళ్లు పెట్టు కుంటూ వ్యవ సాయం చేసేవారమన్నారు. అయితే ఇటీవల కాలంలో ఓ వ్యక్తికి సంబంధించి 46 సెంట్లు ఉంటే దానికి తోడు

ప్రభుత్వ భూమి రాస్తా కూడా ఆక్రమించుకొని ఎత్తయిన గోడ నిర్మిం చి అటువైపు పొలాలకు వెళ్లేందుకు వీలు లేకుండా నిర్మించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఈ విషయాన్ని తాసిల్దా ర్, సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేశామని తలపనేని శివప్రసాద్ తో పాటు మరి కొంతమంది రైతులు తెలిపారు. అంతే కాకుండా పొలాలకు వెళ్లేందుకు దారి లేనం దువల్ల తీవ్రఇబ్బందులు పడుతున్నామని, స మగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కో రామన్నారు. పొలాలకు వెళ్లేందుకు దారి లేక పోతే పంటలు ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నిరాహార దీక్ష

విశాలాంధ్ర-రాయచోటి: నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాయచోటి డిపో యందు సోమవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు రిలే నిరాహార దీక్ష నందు పిఎస్ యం రాజు, టి.రామాంజులు, బిఆర్ బి నాయక్, సివి.రమణ, బిఎస్ రెడ్డి, టి.మధుసూధన్, వి.పి.నాయుడు, ఎ. రెడ్డప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1/2019 సర్క్యులర్ అమలు చేయాలని, అక్రమ సస్పెన్షన్, రిమూవల్స్‌ను నిలుపుదల చేయాలని, మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణకు సెలవు మంజూరు చేయాలి. 114 జీవోలో పొందుపరిచిన విధంగా నైట్ హోటల్ బ్యాంక్ 150 నుండి 400రూపాయలకు పెంచవలెను, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వము లేదా ఆర్టీసీ సమస్త ద్వా

రా మాత్రమే కొనుగోలు చేయాలి, ఉద్యోగులకు అనారోగ్యం సమస్యలు వచ్చినప్పుడు జీతంతో కూడిన సెలవు మంజూరు చేయవలెను, పలు డిమాండ్లతో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న 129 డిపోలో యందు రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఈ రిలే నిరాహార దీక్షకు జోనల్ అధ్యక్షుల వినోద్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షులు యంయన్ రావు, రీజనల్ నాయకులు వైఎస్ రాములు, మునికృష్ణ, సిఎస్ రాజు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై రైతులకు పనిముట్లు: ఏఓ శ్రీదేవి

విశాలాంధ్ర-చెన్నూరు: సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నా యని అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవ చ్చని వ్యవసాయ అధికారిని శ్రీదేవి పేర్కొన్నా రు. సోమవారం ఆమె మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే విత్తనపు డ్రిల్లర్, గొర్రు, ఈనా దు గొర్రు, 9చెక్కల గొర్రు, బ్యాటరీ స్ప్రేయర్, పవర్‌స్ప్రేయర్ (హోండా ఇంజన్‌తో) ఇవన్నీ సబ్సిడీపై ఉన్నాయని అర్హులైన రైతులు అందుబాటులోని రైతు భరోసా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చునని లేదా వారికి సంబందించిన ఆర్‌బికేలలో పూర్తి వివరాలను తెలుసుకోవచ్చని ఆమె తెలిపారు. కావున ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.

ఐదవ వార్డ్ కౌన్సిలర్ ఖాదర్బాషా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు మున్సిపాలిటీ ఐదవ వార్డ్ కౌన్సిలర్ ఖాదర్బాషా కుటుంబాన్ని పరామర్శించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మున్సిపాలిటీ ఐదవ వార్డు కౌన్సిలర్ ఖాదర్ భాష మరణించడం అత్యంత బాధాకరం అన్నారు. తెలుగు దేశం పార్టీ ఒక మంచి వ్యక్తిని కోల్పోయింది. టిడిపి పార్టీ తరఫున ఆకుటుంబానికి అండగా ఉంటాను అని తెలిపారు. ఖాదర్బాషా చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాల్గొన్న మైదుకూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ఎర్రగుంట్ల నగర పంచాయతీలో ప్లాస్టిక్ నిషేధాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయబోతున్నట్లు మున్సిపల్ కమీషనర్ శేషఫణి తెలిపారు. స్థానిక కార్యాలయంలో సోమవారం వ్యాపారులకు ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషఫణి మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.2500ల నుంచి రూ.5వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రోత్సహించే వారికి కూడా రూ.2050 నుండి రూ.500 వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేనేజర్ పుల్లయ్యతో పాటు వ్యాపారులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీపై అవగాహన



విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సచివాలయాల ఉద్యోగులకు ఫిజియోథెరపీపై అవగా హన కార్యక్రమం జరిగింది. విశాఖపట్నంకు చెందిన నిజాం మార్కెటింగ్ ప్రతినిధులు ఫిజి యోథెరపీ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణయ్య, ఈఓపీ ఆర్‌డీ రంతుల్ల య్యతో పాటు పంచాయ తీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు, మహిళా పోలీసులు, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

ఉచిత టైలరింగ్ శిక్షణతో స్వయం ఉపాధి

మంత్రి సతీమణి మండిపల్లి హరితమ్మ

విశాలాంధ్ర–గాలివీడు: ఉచిత టైలరింగ్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక గాలివీడు–2 సచివాలయంలో ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల భవిష్యత్తుపై భరోసా కలిగించేలా రాష్ట్రప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అనేక పథకాలను ప్రవేశ పెట్టడం శుభపరిణామం అన్నారు. మహిళలు కుట్టు శిక్షణలో నైపుణ్యం పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. 90 రోజుల పాటూ నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వం అందించే ఉచిత కుట్టు మిషన్లను పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ జవహర్ బాబు, స్థానిక టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

విశాలాంధ్ర - జమ్మల మడుగు : లింగ నిర్ధారణ పరీక్షలు స్కానింగ్ సెంటర్లు చెయ్యడం నేరమని, కేవలం బిడ్డ ఎదుగుదలను మాత్రమే తెలుసుకోవాలని జిల్లా ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్. శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని ప్రముఖ ప్రవేట్ వైద్యశాలలను సందర్శించి రికార్డ్సను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు స్కానింగ్ సెంటర్స్ నందు చేయటం నేరమన్నారు. అలా చేసే స్కానింగ్ సెంటర్ కు రూ.50,000 జరిమానా విధిస్తామని తెలిపారు. అలాగే డాక్టర్‌కు ఉన్న సర్టిఫికె ట్లను రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

మిట్స్‌లో జాతీయ స్థాయి ఇంటర్-ఇన్స్టిట్యూషనల్ హ్యాకథాన్

విశాలాంధ్ర–మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్)లోని కళాశాల నందు కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగం (డేటా సైన్స్), గీక్స్ ఫర్ గీక్స్ సహకారంతో కళాశాల ప్రాంగణం లో ఉత్కంఠభరితమైన 24-గంటల జాతీయ స్థాయి ఇంటర్-ఇన్స్టిట్యూషనల్ హ్యాకథాన్, ఇంపాసిట్స 2025 ను విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను పరిష్కరించే సాంకేతిక ఆధారిత పరిష్కారాలను రూపొందించడానికి పాల్గొనేవారిని ప్రేరేపించడం, స్థిరమైన, స్కేలబుల్ మరియు సామాజికంగా ప్రభావవంతమైన ఆవిష్కరణలను పెంపొందించడం ఈ హ్యాకథాన్ యొక్క ప్రాథమిక లక్ష్యం అన్నారు. ఈ హ్యాకథాన్ లో మొత్తం 246 మంది 73 గ్రూపు లుగా పోటీ బృందాలు గా ఏర్పడి ఇందులో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. ఈ హ్యాకథాన్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ %ట% మెషిన్ లెర్నింగ్, ఎడ్‌టెక్, హెల్త్‌కేర్, అగ్రోటెక్, స్మార్ట్ సిటీస్, సస్టైనబిలిటీ, ఎన్విరాన్‌మెంట్ మరియు స్టూడెంట్ ఇన్నోవేషన్ వంటి కీలక అంశాలపై విద్యార్థులు దృష్టి సారించారు అని అన్నారు. రియల్-టైమ్ ప్రోటోటైప్‌లను రూపొందించడానికి విద్యార్థులు 24 గంటలు కళాశాలలో పనిచేశారని, కోడింగ్, డిజైనింగ్, వ్యాపార ప్రణాళిక మరియు సామాజిక ప్రభావ ఆలోచనలలో వారి నైపుణ్యాలను ప్రదర్శించారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో తీవ్రమైన ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ సెషన్‌లు, మెంటర్ ఇంటరాక్షన్‌లు, సాంకేతిక మార్గదర్శకత్వం మరియు పాల్గొనేవారిని ఉత్తేజపరిచేందుకు ఉత్సాహభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేసినారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా అభిషేక్, డైరెక్టర్ అఫ్ లెర్నింగ్, గీక్స్ ఫర్ గీక్స్, బెంగళూరు మాట్లాడుతూ ఇలాంటి హ్యాకథాన్‌లు బృందాలు మరియు వ్యక్తులను ఒకచోట చేర్చి నిర్దిష్ట సమస్యను, తరచుగా కంప్యూటర్ ప్రోగ్రామింగ్ లేదా సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన వాటిని పరిష్కరించడానికి ఉపయోగిస్తారు అని ఆయన అన్నారు. కంపెనీలు కొత్త ఉద్యోగులను కనుగొని ప్రచారం పొందడానికి ఇవి ఒక మార్గం. వర్చువల్ హ్యాకథాన్ లు అన్ని పాల్గొనేవారిని రిమోట్‌గా పని చేయడానికి అనుమతిస్తాయి, ఇది ఖర్చులను మరియు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించి, ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ప్రాప్యతను విస్తరిస్తుంది అని అన్నారు. విజేత జట్లకు బహుమతులు అందజేశారు. సిద్దార్థ ఇంజనీరింగ్ కలశాల, పుత్తూరు టెక్ట్రిబ్ టీం టి. మనోజ్ కుమార్ మొదటి బహుమతి 25,000/-, మిట్స్ కు డైనమోస్ కె. తిరిశాంక్ రెండవ బహుమతి 20,000, ఎస్.వి సెట్ ది స్లైవర్స్ పి. దినేష్ కుమార్ రెడ్డి కు మూడవ బహుమతి 15,000, ఎస్.వి సెట్ ఐఓటీ స్క్వాడ్ వై. శశిధర్ రెడ్డి కు నాల్గవ బహుమతి 10,000, మిట్స్ కళాశాల మైల్స్ వర్త్, సి. బాలాజీ, ఐదవ బహుమతి 5,000 మొదలైనవి పొందినట్లు ఆయన అన్నారు. ఇటువంటి వినూత్న మరియు విద్యార్థి కేంద్రీకృత కార్యక్రమాలను నిర్వహించడంలో నిరంతర ప్రోత్సాహం మరియు మద్దతు ఇచ్చినందుకు మిట్స్ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. విజయ్ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్మిక దినోత్సవం మేడే ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర –ముద్దనూరు : ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరిగే మేడేని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. ముద్దనూరులో సోమవారం నాడు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు మేడే కు సంబంధించినటువంటి కరపత్రాలను సిఐటియు నాయకులు మరియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) నాయకులు ప్రమీల,కళావతి తదితరులు తో కలిసి కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని సాధించుకున్న రోజు గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ కలిసి జరుపుకునే పండుగ మేడే అన్నారు. అంతటి చరిత్ర కలిగినటువంటి ఎనిమిది గంటల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం కొత్తగా కార్మిక లో హక్కులు హరించే విధంగా నిర్ణయాలు తీసుకుని ఎనిమిది గంటల పని విధానాన్ని నిర్వీర్యం చేసి 12 గంటల దినాన్ని అమలు చేయడానికి కేంద్రం కుయుక్తులు పడుతుందన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం ఎనిమిది గంటల పని విధానాన్ని సిఐటియు అనేక పోరాటాలు కార్మికుల పక్షాన నిలబడి పోరాడడం జరుగుతుందని అన్నారు. అటువంటి చరిత్ర కలిగినటువంటి మేడేని ప్రతి ఒక్క కార్మికుడు జయప్రదం చేయాలని జయప్రదంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ముద్దనూరులో సిఐటియు ఆధ్వర్యంలో మే 1న మేడే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు హైమావతి చంద్రకళ గంగాభవాని, పి విజయమ్మ,వి భవాని, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్ర ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

కాశ్మీర్ పర్యాటకులను చంపడం పిరికితనం

బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ రామ్మోహన్

విశాలాంధ్ర–వీరబల్లి : జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, విచక్షణ రహితంగా ప్రవర్తించిన పాకిస్తాన్ ఉగ్రవాదులను ఏరిపారేయాలని రాజంపేట బి.ఎస్.పి నియోజకవర్గ అధ్యక్షుడు రామ్మోహన్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు బిందెల గౌతమ్ కుమార్ ఆదేశానుసారం కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ ఇకనైనా ఇలాంటి పిరికిపంద చర్యలు మానుకోవాలని తెలిపారు. ఉగ్రవాదుల పట్ల ఉక్కు పాదం మోపుతాం అని చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం ఇలాంటి చర్యలు జరిగినప్పుడు ఆ ఉక్కుపాదం ఏమైందో తెలపాలని డిమాండ్ చేశారు. రుద్ర దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ప్రజలు బిజెపి పట్ల విశ్వాసం కోల్పోయారని వచ్చేది కచ్చితంగా బీఎస్పీ పార్టీ అని తెలిపారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని బిజెపి పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని తెలిపారు. మృతుల కుటుంబాలకు నష్టపరహారం చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇన్చార్జి ఎంపీడీవోగా వీర కిషోర్

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ఇన్చార్జి ఎంపీడీవో గా చాపాడు మండలం మండల అభివృద్ధి అధికారి ని బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ కార్యాలయం నికి ఇన్చార్జి అభివృద్ధి అధికారిగా వీర కిషోర్ జిల్లా సిఈఓ బాధ్యతలు కల్పించడంతో సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చాపాడు మండలం ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న దాంతో ప్రస్తుతం బ్రహ్మంగారి మఠం మండల అభివృద్ధి అధికారి సెలవులు వెళ్లడంతో ఆయన స్థానానికి అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు బ్రహ్మంగారిమఠనికి జిల్లా సీఈవో ఆదేశాలతో బ్రహ్మంగారిమఠం మండల బాధ్యతలను చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు అదేవిధంగా ప్రస్తుతం వేసవిని ఉద్దేశించి గ్రామాలలో తాగునీటి సమస్య లు లేకుండా చూస్తామని అధికారులతో చర్చించి ప్రతి గ్రామంలో తాగునీటిసమస్యలు లేకుండా చూస్తామన్నారు అదేవిధంగా మే 4వ తేదీ నుండి పదో తేదీ వరకు జరగబోయే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురు పూజ మహోత్సవం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు తాగునీటి సమస్యలు పారిశుద్ధ పనులు దృష్టి పెడతామని ఈ వారం రోజులు సిబ్బంది ద్వారా పారిశుద్ధం లోపించకుండా ప్రత్యేకంగా చొరవ చూపించాలన్నారు సిబ్బంది ద్వారా ప్రతి పంచాయతీలో గ్రామాలలో సమస్యలపై అడిగి తెలుసుకోవడం జరిగిందని బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు పై కూడా అధికారులు ద్వారా కొన్ని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు బ్రహ్మ సాగర్ వద్ద మహిళలకు ప్రత్యేక స్నానపు గదులు పురుషులకు ప్రత్యేకంగా సానప గదులు మంచినీటి సౌకర్యాలను ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అన్నారు మే 1వ తేదీన ఆరాధన గురు పూజ మహోత్సవాలపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని అన్ని శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్ణయిస్తున్నామని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ ఆయన ఆధ్వర్యంలో సమావేశం ఉంటుందని వారు తెలిపారు ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులతో పాటు దేవస్థానం పర్యవేక్షణ, అధికారిమేనేజర్ ఈశ్వరయ్య ఆచారి వివిధ శాఖ అధికారులు హాజరవుతారని వారు తెలిపారు

ఎపిఎన్జీఓస్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ ఎపిఎన్జీఓస్ కార్యవర్గం కాలపరిమితి 3 సంవత్సరాలు పూర్తి అయినందున సోమవారం ఎపిఎన్జీఓస్ కార్యాలయంలో పొలిచెర్ల ఓబులేసు అధ్యక్షతన తాలుకా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎపిఎన్జీఓస్ తాలుకా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా టి శ్రీనివాసులు, బి వేణుగోపాల్, బి రవికుమార్ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. ఎపిఎన్జీఓస్ తాలూకా ప్రెసిడెంట్ గా పొలిచెర్ల ఓబులేసు, కార్యదర్శిగా డి రవీంద్రవర్మ, కోశాధికారిగా ఎస్కేఎండి అస్లాం, అసోసియేట్ ప్రెసిడెంట్ గా జె రవిశంకర్,వైస్ ప్రెసిడెంట్లుగా ఎ విజయ్ కుమార్,కె సంతోష్ రెడ్డి,పి దేవేంద్రరెడ్డి, ఎన్ చంద్రబాబు, కె యశోద, జాయింట్ సెక్రటరీలుగా సి అనసూయ, ఎం సురేష్,ఎం శరత్ కుమార్ రాజు, ఎ కలూద, ఎన్ ఉషారాణి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అందరి సమక్షంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఎపిఎన్జీఓస్ కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతినెలా 1 తారీఖున జీతాలు, పెన్షన్ లు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉద్యోగులకు రావలసిన బకాయిలు 7200 కోట్ల రూపాయలు చెల్లించి నందు వలన ప్రభుత్వానికి అబినందనలు తెలిపారు.

25శాతం సీట్లు కేటాయింపు

విశాలాంధ్ర–పులివెందుల: రాష్ట్రంలోని వారి నివాస ప్రాంతాలల్లో 2026-26 సంవత్సరానికి బలహీన వర్గాల వారి పిల్లల కోసం అన్ని ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలలో 1వ తరగతి చేరే వారికి 25శాతం సీట్లు కేటాయించినట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఆ మేరకు వారు సోమవారం కరపత్రాలను విడుదల చేశారు. ఆ వివరాలిలావున్నాయి. విద్యార్థులు/తల్లిదండ్రుల/ సంరక్షకుల ఆధార్ ద్వారా, ప్రాథమిక వివరాలతో సంబంధిత పోర్టల్ లో నమోదు చేసుకోవాలి. అర్హులైన విద్యార్థులకు సీట్ల కేటా యింపు జరుగుతుంది.నచ్చిన పాఠశాలల్లో దరఖాస్తుకు చేసుకొను టకు కేటాయించిన సీట్ల సంఖ్య గురించి సమాచారాన్ని తెలుసుకొని సంబంధిత పాఠశాల / సచివాలయం / ఇంటర్నెట్ / మండల విద్యాశాఖాధికారి కార్యాలయం / మీ-సేవా సెంటర్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన విద్యార్థుల జాబితా వివరాలను వారి మొబైల్ కు ద్వారా తెలియచేయటం జరుగుతుంది. పూర్తి వివరాలను వెబ్సైట్ లో చూడవచ్చు. పాఠశాల నుండి 1 కి.మీ పరిధిలో నివాసం ఉన్న వారి ధరఖాస్తులు ముందుగా పరిగణించబడతాయి. ఆ తర్వాత పాఠశాలల నుండి 3 కిలో మీటర్ల పరిధిలో నివసిస్తున్న దరఖాస్తుదారులను పరిగణలోనికి తీసుకుంటారు. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ మార్గదర్శక సూత్రాల ప్రకారం, వారి నివాస పరిధిలో అదే పాఠశాలలో చదువుతున్న తోబుట్టువులు ఉన్న పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరారు.

అభివృద్ధే టిడిపి ప్రధాన లక్ష్యం:ఎంపిపి

విశాలాంధ్ర - బద్వేలు : అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం అని గోపవరం మండల అధ్యక్షురాలు ధనలక్ష్మి అన్నారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారికి ఏర్పడే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.ఆయా శాఖ అధికారులు సహకరించినప్పుడే గ్రామీణాభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాల రూపకల్పన కోసం ప్రత్యేక చర్యలను చేపడుతున్నామన్నారు. ఎంపీడీవో రామనాథరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేస్తున్నామన్నారు. వేసవి లో మంచినీటి సమస్యలు ఏర్పడకుండా ఆయా గ్రామాల కార్యదర్శులు ప్రత్యేక జాగ్రత్తలు వహించాలన్నారు. అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందజేస్తున్న బీమా సౌకర్యాలను సద్వినియోగపరచుకోవాలన్నారు. జడ్పిటిసి జయరామిరెడ్డి పలు అంశాలను వివరించారు. ఏటీఎం విజయమ్మ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఉపాధి హామీ పథకంలో కూలి పనులను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా వలసలను పూర్తిగా నిర్మూలించగలిగామన్నారు.కూలి రేటును పెంచామన్నారు. ఈఓపిఆర్ డి షేక్ హసీనా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజలకు వారి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఇప్పటికే ప్లాస్టిక్ నిర్మూలన కొంతమేర జరిగిందన్నారు. ప్రతి విషయంలో ప్రజలలో మార్పిడి కలిగేలా చేస్తున్నామన్నారు.మండల వైద్య శాఖ అధికారి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి సమయంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలన్నారు అందుబాటులో ఉన్న ఆరోగ్య సిబ్బంది సేవలను సద్వినియోగపరచుకోవాలన్నారు. అగ్నిమాపక శాఖ అధికారి చంద్రుడు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.అన్ని వేలలలో అందుబాటులో ఉంటామన్నారు. ఎటువంటి ప్రమాదం ఏర్పడిన వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు ఉత్తమమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. భావితరాలకు అంగన్వాడీ కేంద్రాలు వరంల ఉన్నాయన్నారు. పశు వైద్యాధికారి శిరీష మాట్లాడుతూ పశువులకు బీమా సౌకర్యాన్ని కలగ చేస్తున్నామన్నారు. వేసవిలో పశువులకు ఎండ సొర పోకుండా రైతులు ప్రత్యేక జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గౌస్ వ్యవసాయ అధికారి విజయ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీహరి. కార్యదర్శులు విజయకుమార్ శ్రీనివాసులు రెడ్డి నికిత మోషయ్య. అగ్నిమాపక ఫైర్ మాన్ సిద్దు టిడిపి నాయకులు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మే డే వేడుకలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర–కొండాపురం: మే 1వ తేదిన నిర్వహించే కార్మికుల దినోత్సవంను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సుబ్బారావు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి పి.వెంకటరమణ, సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి మనోహర్ బాబు పిలుపునిచ్చారు. దానికి సంబంధించిన కరపత్రాలను స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నందు విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మే 1వ తేదిన నిర్వహించే కార్మికుల దినోత్సవం 139వ కార్మిక దినోత్సవం అని, ఈ సంధర్భంగా మండలంలోని ఏఐటీయూసీ, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, భవణ నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేయుచున్న అసంఘటిత కార్మికులు మే 1వ తేదిన నిర్వహించే ర్యాలీలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మండలంలో భూ ఆక్రమణలను అరికడతాం

నవోదయ పాఠశాలకు స్థలం పరిశీలన- మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం:పుట్టా

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం :మండలంలో భూ అక్రమణలను అరికట్టేందుకు ప్రత్యేకంగా టీమును ఏర్పాటు చేయడం జరిగిందని అందులో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి మండల సమస్యలను మనలో బోస్ సమస్యలు అధికంగా ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి ప్రత్యేక టీమును జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం తో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్ ప్రత్యేక టీమును ఏర్పాటు చేశారని అందులో భాగంగానే బ్రహ్మంగారిమఠంలో భూ అక్రమాలపై ప్రత్యేక టీమును డిప్యూటీ కలెక్టర్ ఆర్డీవో కమిటీ ద్వారా భూ అక్రమంగా అరికట్టేందుకు ప్రత్యేకంగా చొరవ చూపిస్తున్నానని మైదుకూరు శాసనసభ్యులు, పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు అందులో భాగంగానే బ్రహ్మంగారిమఠం మండల భూ సమస్యలపై అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి తాహశీల్దార్ కార్యాలయంలోని అధికారులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి డిప్యూటీ కలెక్టర్, శిరీష బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ బ్రహ్మంగారిమఠం రెవిన్యూ అధికారులతో కలసిచర్చించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి బ్రహ్మంగారి మఠం సమస్యలను తీసుకెళ్లడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని తెలపడంతో కలెక్టర్ ప్రత్యేకంగా టీమును ఏర్పాటు చేసి భూ అక్రమాలకు అరికట్టేందుకు ప్రత్యేకంగా టీమును ఏర్పాటు చేశారని దీని ద్వారా ప్రతి గ్రామంలో భూ సమస్యలు భూ అక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా దృష్టి పెట్టడం జరిగిందన్నారు ఈ మండలంలో ఎక్కువ ఎస్సీ ఎస్టీ పేదలు ఉన్నారని పేదల భూములు కూడా కొంతమంది ఆక్రమణలకు గురిచేసి భూ అక్రమాలు చేశారని నిరుపేదల భూములను పేదలకు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని కొంతమంది బడా నాయకులు భూ ఆక్రమణలను వంద ఎకరాలు ఆక్రమణల చేశారన్నారు అదేవిధంగా బ్రహ్మంగారిమఠంలో నవోదయ పాఠశాలకు ప్రభుత్వ స్థలాన్ని పలుగురాళ్లపల్లె మల్లెపల్లె మధ్యలో ఉన్న 1938 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి పరిశీలనను చేయడం జరిగిందని ప్రభుత్వ భూముల్లోనే నవోదయ పాఠశాల నిర్మాణానికి శ్రీకరం చూద్దామని ఆయన తెలిపారు అదేవిధంగా గురుకుల పాఠశాల గత తెలుగుదేశం ప్రభుత్వం లోనే శాంక్షన్ చేయడం జరిగిందని వైసిపి ప్రభుత్వంలో పాఠశాలను పూర్తి చేసి కొంత నిధులు లేకపోవడంతో పనులు ఆగిపోవడం తిరిగి పనులను ప్రారంభించి జూన్ నాటికి పాఠశాలను లో విద్యార్థులు ఉండే విధంగా చూస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి ఆలయ ఫిట్ పర్సన్, శంకర్ బాలాజీ బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్, దామోదర్, డిప్యూటీ తాహశీల్దార్, జాన్సన్, రీ సర్వే తాహశీల్దార్, సాంబశివారెడ్డి మండల సర్వే దేవరాజ్ వీఆర్వోలు, మండల ఏపీ రవీంద్ర, తెలుగుదేశం పార్టీ, అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి యల్లటూరి సాంబశివరెడ్డి పూజా శివ యాదవ్ వివిధ ప్రాంతాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి పర్యటన విజయవంతం చేయాలి

- ఎపి ఖాది పరిశ్రమల ఛైర్మన్ కె కోటేశ్వరచౌదరి

విశాలాంధ్ర –రైల్వేకోడూరు: బారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం చేయాలని రేపల్లె నియోజకవర్గ పరిశీలకులు ఎపి ఖాది గ్రామీణ పరిశ్రమల ఛైర్మన్ కె కోటేశ్వరచౌదరి (కెకె) పిలుపునిచ్చారు. సోమవారం రేపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ తో కలసి ఏర్పాటు చేసిన నియోజకవర్గ కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కెకె మాట్లాడుతూ అమరావతి పునర్మాణ ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా జనసమీకరణలో ఈ ప్రాంత సత్తా చూపించాలన్నారు.250 ఎకరాలలో లక్ష కోట్లకు పైగా విలువైన పనులకు ప్రధాని శంకుస్థాపనలు చేస్తారన్నారు.అందరం కలసి సమన్వయంతో పని చేసి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్, శివప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

తూపల్లె గ్రామస్తులు

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : బి కోడూరు మండలంలోని తూపల్లె గ్రామంలో ఎన్నో ఏండ్లుగా గ్రామ అవసరాలకు ఉపయోగించుకుంటున్న స్థలాన్ని గ్రామస్తులకు తెలియకుండా రెవిన్యూ అధికారులు అండదండలతో గ్రామానికి సంబంధించిన మూల గురువిరెడ్డి తమ పేరు మీద పట్టా పొంది తమ కుమారుడు కుమార్తెల పేరు మీద ఒక్కొక్కరి పేరు 10 సెంట్ల స్థలములను ఆన్లైన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాల చుట్టూ తిరిగి విన్నవించుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. వివరాలలోకి వెళితే తూపల్లె గ్రామంలో సర్వేనెంబర్ 547 లో గల 51 సెంట్లు స్థలము లో గ్రామస్తులందరూ తమ పొలాలకు వెళ్లేందుకు గుడికి వెళ్లేందుకు, చెరువు దగ్గరికి వెళ్లేందుకు దారి చెడుకు మంచికి ఆ స్థలము అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. గత కొంతకాలంగా తమ గ్రామానికి చెందిన మూల గురివిరెడ్డి ఆ స్థలాన్ని తమ పేరు మీద పట్టా చేయించుకుని తమ కుమారులు కుమార్తెల పేరుపై ఒక్కొక్కరి పేరు మీద 10 సెంట్ల స్థలాన్ని ఆన్లైన్ చేయించుకున్నారని తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు మండల తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ దగ్గర కూడా వెళ్ళామన్నారు. తాసిల్దారు సరిగా మాకు న్యాయం చెయ్యకపోగా మాపైనే కేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తుండడంతో మేము మీడియాను ఆశ్రయించామన్నారు. గ్రామస్తులు మీడియా ప్రతినిధులతో గ్రామంలో ప్రతి ఒక్కరికి అన్ని అవసరాలకు ఉపయోగపడే స్థలం ఒకే కుటుంబం వ్యక్తులు పట్టాలు చేయించుకోవడం చాలా దారుణం గ్రామంలో దాదాపు నూరు కుటుంబాలు ఆ స్థలంలో కనీస అవసరాలు తీర్చుకుంటున్నామని తప్పకుండా ఆ స్థలం మాకు అవసరం అన్నారు. ఆ పట్టాలు రద్దుచేసి ఆ స్థలాన్ని గ్రామస్తులు అందరికీ ఉపయోగకరంగా ఉండేటట్లు చూడాలని న్యాయం చేయాలని ఏది ఏమైనా స్థలాన్ని మాత్రం విడిచి పెట్టే ప్రసక్తే లేదని గ్రామస్తులు తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులు, గ్రామస్తులు కలిసి బి కోడూర్ ఎమ్మార్వో కార్యాలయం తహసిల్దార్ దస్తగిరి కి గ్రామస్తులు అన్ని విషయాలు తెలిపి గ్రామస్తులు తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. తాసిల్దార్ దస్తగిరి కలెక్టర్ నివేదిక పంపించి గ్రామస్తులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలి

సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

తహసిల్దార్ నరసింహా కుమార్

విశాలాంధ్ర–రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం(పబ్లిక్ గ్రీవెన్స్ రిద్రసెల్ సిస్టం) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల, స్థానిక ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను మండల తాహసిల్దార్ నరసింహ కుమార్ స్వీకరించి అక్కడికక్కడే కొన్ని సమస్య లను పరిష్కరించారు. ప్రజల నుంచి వచ్చిన మరికొన్ని అర్జీలును పశీలించి త్వరలో పరిష్కరిస్తా మంటూ అర్జీ దారులకు నచ్చజెప్పి సంతృప్తి పరిచారు.సందర్భంగా మండల తాహసిల్దార్ నరసింహ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో గాని, పట్టణంలో గాని పరిష్కారం గాని సమస్యలు ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని తహసిల్దార్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ నరసింహ కుమార్ మాట్లాడుతూ వివిధ సమస్య పై కార్యాలనికి వచ్చిన రైతులకు, బడుగు బలహీన

వర్గాల ప్రజలకు కార్యాలయం చుట్టు తిప్పుకోకుండా వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని వీఆర్వో, సర్వేయర్,అర్.ఐ లకు తహసిల్దార్ ఆదేశించారు.

మంత్రి దుర్గేష్‌ను కలిసి టిడిపి నేత విజయ్

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్ర పర్యాటకశాఖ, సాంస్కృతిక శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను సోమవారం తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి కలుసుకున్నారు. తాను మర్యాద పూర్వకంగానే మంత్రి దుర్దేష్‌ను కలుసుకున్నట్లు విజయ్ ఈ సందర్బంగా వెల్లడించారు.

మాజీ ఎమ్మెల్యే విష్ణు విమర్శలు హాస్యాస్పదం

విశాలాంధ్ర-వేంపల్లి: కూటమి ప్రభుత్వంలో బ్రాహ్మణులపై ప్రభుత్వ దాష్టీకం పెరిగింది అని వైసీపీమాజీ ఎంఎల్ఏ మల్లాది విష్ణు విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ ప్రసాదరావుఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా పూజారులపై దేవస్థానం ఛైర్మెన్‌లు దాడి చేసారాని బ్రాహ్మణ సంఘాలు కేసులు పెట్టినా అతీగతి లేదన్నారు ఆనాడు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. వివాదస్పద కేసులో అరెస్ట్ అయిన పోలీస్ అధికారి బ్రాహ్మణుడు కావడం యాద్రుచ్చిక మని అరెస్ట్ చేయడం పోలీస్ కేసులో భాగమని ఆయనకు ఏమి ఇవ్వాలో కోర్ట్ ఆదేశాలు వుంటాయన్నారు. అన్ని తెలిసి ఆరోపించడం కేవలం బురద చల్లడానికే అన్నారు. గతంలో శ్రీలక్ష్మి కేసు లో ఈ సానుభూతి ఏమైందని మరోమారు ప్రశ్నించారు. అధికారులు పై ప్రభుత్వం కక్ష సాధింపు ఐబీ విషయంలో చుశామన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మెన్‌గా బ్రాహ్మణులకు ఎంత మేలు జరిగిందో అందరికి తెలుసుని ఛైర్మెన్‌గా ఉండి ప్రభుత్వ ఆదేశాలు పాటించక పోవడం కరెక్టా అని ప్రశ్నించారు. ఇక శారదా పీఠంపై ఎవరికీ పెద్దగా మంచి అభిప్రాయం లేదని దాని గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. తిరుమల కొండపై అనేక అక్రమాలు జరిగిన గతంలో ఎందుకు స్పందించ లేదన్నారు?.గత ప్రభుత్వంలో బ్రాహ్మణ కార్పొరేషన్ బీసీ శాఖలో కలపడం దారుణం కాదా అన్నారు. మీరు చైర్మన్ గా వున్నపుడే కార్పొరేషన్ పథకాలు అటేకెక్కలేదా? ఎంతమంది బ్రాహ్మణ లకు పథకాలు అందలేదో మీకు తెలియదా. అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బ్రాహ్మణులపై జరిగిన వాస్తవాలను తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.

ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-పులివెందుల: ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం, స్నేహిత అమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎస్‌సిఎన్ఆర్ పంక్షన్ హాలు యజమాని సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కొనియాడారు. స్థానిక సత్రంబడిలో నెల రోజులుగా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం, సేవాసమితి ఆధ్వర్యంలో ఏపీఆర్జేసీ, పాలిసెట్ ప్రవేశ పరీక్షల సందర్బంగా నిర్వహించిన శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ కలిగి ఉంటారో ఆ విద్యార్థి ఉత్తమ పరులుగా ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. 16సంవత్సరాలుగా పట్టణ, గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు పోటీ పరీక్షల పట్ల ఉన్నత చదువువు అభ్యసించేందుకు ఆసక్తి పెంచేలా ఈ ఉచిత కోచింగ్ సెంటరు దోహదపడిందని ఆయన కొనియాడారు. అలాగే సమాజ శ్రేయస్సు కోసం సేవా సమితి సామాజిక సేవలు అందించడం అభినందనీయమన్నారు. లింగాల మండల విద్యాశాఖాధికారి రామకృష్ణయ్య మాట్లాడుతూ పాలీసెట్‌లో విద్యార్థులు పొందే ర్యాంకులు వారి భవిష్యత్ విజయాలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. నమూనా పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ నమూనా పరీక్షలల్లో బాలుర విభాగంలో సుందరేస్వర్, దుర్గా నాగేంద్ర, నందివర్దన్‌రెడ్డి, అలాగే బాలికల విభాగంలో సహాన్, శ్రావణిలకు సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం నాయకులు రాఘవేంద్రారెడ్డి, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు చమర్తికి ఆహ్వానం

విశాలాంధ్ర-రాజంపేట: మండలం భువనగిరి పల్లెలో నిర్వహిస్తున్న లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సోమవారం ఆహ్వాన పత్రికను గ్రామస్తులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని వారు తెలిపారు. మే 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, 13వ తేదీన కళ్యాణ మహోత్సవానికి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నేరు లక్ష్మీ నరసయ్య, మల్లెం సుబ్బయ్య, నల్లంశెట్టి రఘుపతి, ముత్యాల తేజ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలి: డిఆర్వో

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన స్పందించి నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా రెవెన్యూ విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు డిప్యూటీ కలెక్టర్ల లతో కలిసి.. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కార నివేదికలు పంపాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, వెంకటపతి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, మెప్మా పీడి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక పుట్టపర్తి నారాయణాచార్యుల ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చదువుల బాబు, శ్రీ రమణమహర్షి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రవి ప్రకాష్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గోపినాథ్ రెడ్డి, జిరాఫీ చెస్ డైరెక్టర్ మరియు రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ లైబ్రేరియన్ గంగాధర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ చాడ మునిరెడ్డి, యోగా మాస్టర్‌లు పాల్గొన్నారు. మొదటగా గ్రంథాలయ ఉద్యమ పితామహుడు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చదువుల బాబు విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజూ ఈ సమ్మర్‌లో గ్రంథాలయానికి వచ్చి ఇక్కడ చెప్పేటువంటి విశయాలన్నింటిని తెలుసుకొని ఆచరించి, బాల్య దశలోనే కథలు రాయడం అలవాటు చేసుకోవాలని అలాగే గ్రంథాలయమే దేవాలయం ఈ గ్రంథాలయముమన మెదడుకు మేతనిస్తుంది అని, క్రమం తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి జ్ఞాన సంపదను ఆర్జించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ నాగలక్ష్మి, విధ్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ అధికారిణి టి.తిరుపతమ్మ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన బీజేపీ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సత్యకాలం పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్‌ను భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి అరకటవేముల హరినారాయణ కలిశారు. విజయవాడ నందు జరిగిన సత్యకాలం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కిషన్ రెడ్డి, గౌరవ అతిధిగా నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. అనంతరం మంత్రి సత్యకుమార్ సత్యకాలం-2 పుస్తక ప్రచురణను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కార్యదర్శి అరకటవేముల హరినారాయణ హాజరై మంత్రి సత్యకుమార్‌కు శుభాభినందనలు తెలిపారు. తదనంతరం సత్యకుమార్ మిత్రుడు హరినారాయణ గారికి శుభాకాంక్షలు సత్యకుమార్ అని ఆటోగ్రాఫ్ ఇవ్వడం జరిగింది. మూడు దశాబ్దాల ఇద్దరి స్నేహాన్ని ఒకరికి ఒకరు గుర్తు తెచ్చుకొని సంతోషించారు.

ఏపిపి టిడి ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఏ.పి.పి.టి.డి నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ప్రొద్దుటూరు ఆర్టీసి బస్టాండ్ ఆవరణంలో ఏ.పి.పి.టి.డి నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా డిపో కమిటి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అపరిస్కృత సమస్యలు పరిష్కారం కొరకు రెండో రోజు నిరాహార దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు దీక్షలో డ్రైవర్లు ఎంపీ రావు, ఎస్ఎం అలీ, టీఎస్ నరసయ్య పాల్గొన్నారు. సిబ్బందికి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న క్రింది స్థాయి ఉద్యోగుల ప్రమోషన్లు సంబంధించి ప్రభుత్వంగా అంగీకరించిన ప్రకారం ఆర్టీసి నిబంధనల మేరకు వెంటనే ప్రభుత్వం వద్ద ఉన్న ఫైల్ పరిష్కారానికి తగు ఆదేశాలు ఇప్పించాలన్నారు. సంస్థ నందు వివిధ గ్యారేజీలలో సరిపడ సిబ్బంది లేక స్పేర్స్ మరియు టూల్స్ విశయంలో సిబ్బంది ఎదుర్కొంటున్నటువంటి అంశాలు సవివరంగా రాత పూర్వకంగా దాదాపు నాలుగు నెలల క్రితం తమరికి మరియు గౌరవ ఈడిఈ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికి చర్చించి పరిష్కారం చేయకపోగా టెస్టింగ్ల పేరుతో దాదాపు డ్యూటీ టైం అయినా రెండు గంటలు పైబడి సిబ్బందిని ఇబ్బంది పెట్టడం, ఫెయిల్యూర్ విశయంలో గతంలో ఇచ్చిన సర్క్యులర్ ఓపీ4/462(10)/2022 ఎంఈడి తేది 11.01.2022నకు భిన్నంగా అన్యాయంగా గ్యారేజీ సిబ్బందికి చార్జీషీట్లు, సస్పెన్షన్లు, రిమూవల్స్ చేయుట వలన సిబ్బందిలో ఉన్న ఆందోళణలు తొలగించి సర్క్యులర్‌ను అమలు చేయాలని తెలిపారు. 01.09.2014 ముందు పదవి విరమణ చేసి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారందరికి ఎన్నికలు సంధర్భంగా ముఖ్యమంత్రి కడపలో హామీ ఇచ్చిన మేరకు జీవనభృతి ఇప్పిచాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఉద్యోగులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు దైవభక్తి కథలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాల బాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సి పల్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో బుధవారం 32మంది విధ్యార్థులు పాల్గొన్నారు. రిటైర్డ్ తెలుగు విద్వాన్ జి.వెంకటేషు విధ్యార్థులకు దైవభక్తి కథలను బోధించారు. జిరాఫీ చెస్ కోచ్‌లు యన్.నాగార్జున, పి.అరవింద్‌లు జిరాఫీ చెస్ శిక్షణ ఇచ్చారు. అనంతరం విధ్యార్థులు ఖో ఖో ఆటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, ఉపాధ్యాయులు రవిశంకర్ రెడ్డి, ఓబులేసు, రెహమాన్ ఖాన్, అటెండర్ శారద, గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్ విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర - బద్వేలు : జమ్మూ కాశ్మీర్ లో ని పహల్గాం లో 22-4-25 వతేదీన పర్యాటకులపై కొంతమంది మతోన్మాద తీవ్రవాదులు దాడులు చేసి వారిని మతం అడిగి మరీ అత్యంత కిరాతకంగా చంపడాన్ని నిరసిస్తూ బద్వేలు న్యాయవాదులు మతోన్మాద తీవ్రవాద చర్యలకు వ్యతిరేకంగా సోమవారంర్యాలి చేసి నిరసన తెలియజేసారు. న్యాయవాదులు మాట్లాడుతు అమాయకపు పర్యాటకులను మతం అడిగి మరి 26 మందిని నిర్ధాక్షిణ్యంగా చంపడం చాల హేమమైన చర్యగా బావించారు. దీని వెనుక పాకిస్థాన్ దేశం హస్తం ఉందని ఆదారాలు కూడా ఉన్నందున ఆ దేశానికి సరైన బుద్ధి చెప్పాలని. భారత ప్రభుత్వన్ని కోరుచు భవిష్యత్ లో ఇలాంటి మరలం జరగ కుండా తీవ్ర వాదంపై కఠిన నిర్ణయాలు తీసుకోవలసిన సమయం ఆసన్నమైంది. తీవ్ర వాదంపై భారత దేశ ప్రభుత్వం తీసుకొను ఏ చర్యకైనా భారత దేశ ప్రజల సంపూర్ణ మద్దతు ప్రభుత్వానికి ఉంటుంది అని తెలియచేసారు. తీవ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటంబాలకు ప్రగాడే సాను భూతని తెలియజేసారు. ఈ నిరసనలో న్యాయ వాదుల సంఘం ప్రెసిడెంట్ డివిఎస్ఆర్ కృష్ణ జనరల్ సెక్రెటరీ మురళి క్రిష్ణ, సీనియర్ న్యాయ వాదులు. బ్రహ్మారెడ్డి. రాజేశ్వరరావు. ప్రదీష్ కుమార్ న్యాయవాదులు పాల్గొన్నారు.

సుండుపల్లెలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రం ముహమ్మదియా మసీదులో సంఘ సేవకుడు సయ్యద్ అహ్మద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ వేసవి కారణంగా రక్త కొరత చాలా అధికంగా ఉందని, అందుకోసమే రక్తదాన శిభిరం ఏర్పాటు చేయవలసి వచ్చిందని, ఇందులో 30 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసులు,రెడ్డిరాణి, మైనారిటీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయం ఆధ్వర్యంలో వేసవి వినోదం కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా గ్రంథాలయం ఆధ్వర్యంలో సోమవారం రాయచోటి పట్టణంలోని కొత్తపేటలో గల మురళి యుపి స్కూల్లో రాష్ట్ర గ్రంథాలయ సంచాలకుల ఆదేశాల మేరకు వేసవి వినోదం 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జయభారత్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 28 వ తేదీ నుండి జూన్ నెల 6వ తేదీ వరకు నిర్వహించే వేసవి వినోదం 2025 కార్యక్రమాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఈ వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థిని,విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు వివిధ రకాల డ్రాయింగ్ శిక్షణ ఇవ్వడం కాకుండా కథల పుస్తకాలు చదివించడం,వినోద కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అన్నారు.గ్రంథాలయం ఆధ్వర్యంలో జరిగే ఈ వేసవి వినోద శిక్షణాలో విద్యార్థుల్లో దాగి ఉన్న వివిధ రకాల సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ నెల 28 వ తేదీ నుండి జూన్ నెల 6 వ తేదీ వరకు ప్రతిరోజు జరిగే వేసవి వినోద కార్యక్రమాలలో విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని వివిధ రకాల కార్యక్రమాల ద్వారా తమ నైపుణ్యానికి పదును పెట్టి వేసవి వినోదాన్ని ఆస్వాదించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్ద చెరువు కట్టపై ఇబ్బడి ముబ్బడిగా వ్యర్థాలు

దుర్గంధంతో ప్రజలు తీవ్ర అవస్థలు

విశాలాంధ్ర-గాలివీడు: హొటళ్ళ,చికెన్ సెంటర్ల నుంచి వెలువడుతున్న పలు వ్యర్థాలను పెద్ద చెరువు కట్టపై రహదారి వెంబడి వదిలి వెళ్తున్నారు.వాటి నుంచి వస్తున్న దుర్గంధం, దుర్వాసనలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గేటు నాలుగురోడ్ల కూడలిలో ఉన్న హొటళ్ళు,చికెన్ సెంటర్లు నుంచి వెలువడుతున్న వ్యర్థాలను గుట్టుచప్పుడు కాకుండా రాత్రి సమయాల్లో వాహనాల్లో తెచ్చి రహదారుల పక్కన పారబోస్తున్నారు. వ్యర్థాలు కుళ్లిపోయి దుర్వాసనను వెదజల్లుతున్నాయి.అ రహదారిలో వెళ్లే వాహనదారులు, పాదాచా రులు దుర్వాసనకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీంతో ఆ వ్యర్థాల నుంచి వస్తున్న కంపుకు ఆ దారి వెంట వెళ్లే వారు ముక్కులు మూసుకోవాల్సి వస్తుంది.గతంలో స్థానికులు అనేకమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ,అధికారులు మాత్రం హొటళ్లు,చికెన్ సెంటర్ల యజమానులకు తాఖీదులు ఇచ్చి మమ అనిపించారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పేద బడుగు ముస్లింలకు ఎంతో ఉపయోగపడేది వక్ఫ్ సవరణ చట్టం

పోతు గుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలో తోట కళ్యాణ మండపంలో సోమవారం వక్ఫ్ సవరణ చట్టం 2025 పైన అవగాహన సదస్సు కార్యక్రమం జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు, జిల్లా ఇంచార్జ్ చంద్రమౌళి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ లు పాల్గొని వారు మాట్లాడుతూ పేద బడుగు ముస్లిమ్స్ కు ఎంతో ఉపయోగపడే ఈ చట్టం గురించి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా కొంత మంది చేతుల్లో ఈ భూమి పెట్టుకుని వారు అనుభవిస్తున్నారు తప్ప, దేశంలో దాదాపు మైనారిటీలలోనే 31 శాతం మంది దిగువ దారిద్ర రేఖకు దిగువన ఉన్నారని వారందరికీ ఈ ఫలాలు అందాలనే ఉద్దేశంతోనే ఈ సవరణ చట్టం తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. దేశంలో మూడవ అతిపెద్ద భూమి ఉన్న బోర్డు వక్ఫ్ బోర్డు అని అన్నారు. ఇప్పటివరకు సంవత్సరానికి 166 కోట్ల ఆదాయం చూపిస్తుందనీ, 2006లోనే సచార్ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో దాదాపు లక్షల ఎకరాల భూమి ఉందని దానిని సక్రమంగా వినియోగించుకుంటే 12000 కోట్ల రూపాయల సంవత్సరానికి ఆదాయం వస్తుందని అన్నారు. 2006లోనే సచార్ కమిటీ నివేదిక ఇవ్వడం జరిగిందనీ, ఇప్పటికి 2025 కు ఇది దాదాపు 20 వేల కోట్ల పైన ఆదాయం వస్తున్న బోర్డు ఈ డబ్బు మొత్తం పేద ముస్లిం మహిళలకు, వితంతువులకు, పిల్లల చదువులకు ఇతర వారి ఆర్థిక వెసులుబాటుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ చట్టం తీసుకొని వచ్చి దీంట్లో మైనారిటీలకు సంబంధించిన అన్ని వర్గాల వారిని సభ్యులుగా చేర్చి ముఖ్యంగా మహిళలను కూడా సభ్యులుగా చేర్చి వారి ఎదుగుదలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ చట్టం తీసుకొచ్చారని, దీనిని అందరూ సక్రమంగా వినయించుకోవాలని కొద్దిమంది వ్యక్తులు చెప్పే తప్పుడు మాటలు సామాజిక మాధ్యంలో వచ్చేటి నమ్మొద్దని వారన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు జిల్లా కన్వీనర్ ఎల్లంపల్లి ప్రశాంత్, కోకన్వీనర్ జ్యోతి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహమ్మద్, మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కృష్ణ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, వివిధ మండలాల నుంచి విచ్చేసిన మైనార్టీ మహిళలు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి బ్లో పైప్, డార్టింగ్ గన్ శిక్షణ

విశాలాంధ్ర- మదనపల్లె: మనుషులు-వన్యప్రాణుల ఘర్షణలను తగ్గించేందుకు మదనపల్లె డివిజన్ అటవీ శాఖ సిబ్బందికి ప్రముఖ వన్యజీవన నిపుణురాలు డా. షిరీన్ లారెన్స్ ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ శిక్షణలో వన్యప్రాణులను శాంతింపచేయడానికి ఉపయోగించే బ్లో పైప్ మరియు డార్టింగ్ గన్ వాడకంపై ప్రయోగాత్మకమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ప్రాథమికంగా మనుషులు-వన్యప్రాణుల మధ్య ఘర్షణలను నివారించడం, ప్రాణి మరియు మానవ భద్రతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. డా. లారెన్స్, ఈ శిక్షణ ద్వారా సిబ్బందికి ప్రమాదకర పరిస్థితుల్లో వన్యప్రాణులను సురక్షితంగా నిర్వహించే పద్ధతులు, శాంతింపచేసే సాంకేతికతలను నేర్పారు. ఈ సెషన్ నిర్వహించబడటం వల్ల అన్ని స్థాయి సిబ్బందికి స్పష్టత కలిగింది. మదనపల్లెలో చిరతపులులు, మొదలైన వన్యప్రాణులతో మానవుల మధ్య ఘర్షణలు తరచుగా నమోదవుతున్నాయి. ఇటువంటి సంద ర్భాల్లో సిబ్బంది త్వరితమైన, ప్రభావవంతమైన చర్యలు తీసుకోవడానికి ఈ శిక్షణ సహాయకరంగా ఉంటుందని అటవీ అధికారులు తెలిపారు.

ప్రభుత్వం ఉద్యోగస్తులకు న్యాయం చేయాలి

మినీస్టియాల్ సంఘం జాయింట్ సెక్రెటరీ, బొల్లు సుజనేంద్ర

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : పంచాయతీరాజ్ శాఖలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పాలనా సంస్కరణలతో జడ్పీ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగల సంఘం బద్వేల్ యూనిట్ జాయింట్ సెక్రెటరీ బొల్లు సుజనేంద్ర, మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి .మల్లికార్జునరావు అన్నారు. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి సంస్కరణలను తాము స్వాగతిస్తున్నామని కానీ కొన్ని లోటుపాట్లను సరిచేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు జీవో ఎంఎస్ 35 తో జిల్లా పరిషత్ పరిధిలో పనిచేస్తున్న పరిపాలన అధికారులకు ఎంపీడీవోల పదోన్నతుల కోటాలో తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ .రామకృష్ణయ్య మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన తరగతులు ప్రారంభం

గ్రంథాలయ కార్యదర్శి యస్. అమీరుద్దీన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కేంద్ర గ్రంధాలయ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా వేసవివినోదం కార్యక్రమాల్ని సోమవారం కొండాయపల్లెలో వున్న జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ప్రారంభించడమైనది. జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ ధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ విద్యార్థులను గ్రంధాలయాలకు వచ్చు వారిలో పఠనాశక్తిని పెంపెందించుటకు, వారిలోని సృజనాత్మకతను పెంపొందించుకు మన ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయగా మన జిల్లాలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని కడప జిల్లా లోని విద్యార్థులందరూ గ్రంధాలయాలోని ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు.జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు దేవదత్తం మాట్లాడుతూ వేసవి సెలవులను ఎలా వినియోగించుకోవాలనే అంశము మీద వేసవి వినోదాల పేరుతో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోకరమన్నారు. గత 9 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ క్యాంపుకు జనవిజ్ఞాన వేదిక రీసోర్సుపర్సన్స్ అందిసున్న సేవలు ఈ సంవత్సరం నిర్వహించబోయే వేసవినోద కార్యక్రమానికి కూడా జన విజ్ఞాన వేదిక రిసోర్స్ పర్సన్స్ పాల్గొని విజయవంతం చేయుటకు మా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు అదేవిధంగా విద్యార్థులందరూ పాల్గొని డ్రాయింగ్, డాన్స్,ఓరిగామి, కథలు, బుక్ రీడింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్ మొదలైన అంశాలన్నిటిలో ప్రాథమిక అంశాలు పొందాలని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ భాషా మీ రిసోర్స్ పర్సన్ రంగనాయకులు అదేవిధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ నిపుణులు కీర్తి కుమార్, డ్రీల్ టీచర్ భారతి, గ్రంధాలయ సిబ్బంది ఉప గ్రంథాలయాధికారి ఇ. పవన్ కుమార్, బాబ్జి, నవాబ్ జాన్, సురేష్, జేమ్స్,రాంప్రతాప్, రమణ, సుబ్బమ్మ, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

విశాలాంధ్ర - వీరబల్లి : మండలంలోని తాటి కుంటపల్లె సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి నిధులు దుర్వినియోగం చేశారంటూ ఆ గ్రామానికి చెందిన పలువురు సమా చారాన్ని కోరారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు సోమ వారం తాటికుంటపల్లి పల్లె సచివాలయంలో అధికారులు విచారణ చేపడుతున్నారు.

అంగన్వాడీలో స్థానికులకు అవకాశం కల్పించాలి

విశాలాంధ్ర-రాజంపేట: అంగన్వాడి ఉద్యోగాలలో స్థానికులకే ప్రాధాన్యత కల్పించాలని సీతారామపురం గ్రామపంచాయతీ ప్రజలు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ వైకోమా నదియాదేవికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామాపురం గ్రామం నందు గల అంగన్వాడీ కేంద్రం నందు వేరే ప్రాంతానికి చెందిన జి నాగమ్మ అను వ్యక్తి అంగన్వాడీ టీచర్ గా ప్రస్తుతం పని పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారము అదే గ్రామానికి చెందిన వ్యక్తి పనిచేయవలసి ఉన్నప్పటికీ, ప్రస్తుతం వేరే ప్రాంతానికి చెందిన వారు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారు అన్నారు. మా గ్రామంలో ప్రస్తుతం పని చేస్తున్న ఆ పోస్టును ఖాళీగా చూపించి మా గ్రామానికి చెందిన వారిని నియమించాలని కోరారు. సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే ఐసిడిఎస్ పిడికి స్థానిక మహిళలకే ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.

భావన టౌన్షిప్ భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

- ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ 2022లోనే, భావన టౌన్షిప్ భూములలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, ఇందులో ప్రభుత్వ భూమి ఉందని, దాని విలువ సుమారు 200 కోట్లకు పైగా ఉంటుందని ఆ భూమి ప్రభుత్వానికి చెందాలని గత మూడు సంవత్సరాల నుండి మండల తాసిల్దార్ నుమొదలుకొని, ఆర్టీవో, డిఆర్ఓ, జాయింట్ కలెక్టర్, కలెక్టర్, కమిషనర్, సిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిసిఎల్ఏ, ముఖ్యమంత్రి వరకు అన్ని తరగతుల వారికి సుమారు 450 పేజీల పూర్తి ఆధారాలతో కూడిన పుస్తకాన్ని అందించామని సుదీర్ఘమైన పోరాటానికి నేడు మేలైన ఫలితాలు వచ్చాయని, నాడు ఆర్సిపి చెప్పిన మాటనే నేడు ప్రభుత్వ అధికారులు నిజమని తేల్చడం, నిజాయితీకి నిలువుటద్దామని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన అవినీతిపై పోరాటం విజయం సాధించిందని, ఈ విజయానికి సహకరించిన నాటి ప్రతిపక్షం నేటి అధికార కూటమి పార్టీ, సిపిఐ, కాంగ్రెస్ జనతా దళ్, బీఎస్పీ, ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు ఈనాడు, ఏబీఎన్ మీడియా మిత్రులు ప్రతినిధులు ప్రత్యక్షంగా పరోక్షంగా మాకు వెన్నదండగా నిలిచాయని వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్టియు రాష్ట్ర కార్యదర్శి సిద్దిరామయ్య, ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బూల్ బాషా, కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, చాపల సుబ్బరాయుడు, రమేష్, విజయ్ కుమార్, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఎం గారూ.. అమరావతి భజన మానండి

• శాంతి భద్రతలపై దృష్టి పెట్టండి: డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: రాష్ట్రంలో శాంతి భద్రతలు అధ్వాన్నంగా తయారయ్యాయని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి విరుచుకు పడ్డారు .సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు నానాటికీ తీసికట్టు నాగం భట్లు అన్నట్లు తయారయ్యాయన్నారు. ఆడవాళ్ళకు, మగ వాళ్లకు, హిజ్రాలకు ఎవ్వరికీ రక్షణ లేదన్నారు. వేట కొడవళ్ళు వీరవిహారం చేస్తున్నాయ్. మద్యం, డ్రగ్స్, గంజాయి, జూదం, బెట్టింగులు విచ్చలవిడిగా సాగుచున్నాయన్నారు. నిన్న ఆదివారం పట్టపగలు కర్నూల్ జిల్లా, ఆలూరు అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త, మాజీ జెడ్పిటిసి సభ్యులు చిప్పగిరీ లక్ష్మి నారాయణను టిప్పర్తో డీ కొట్టి వేట కొడవళ్ళతో నరికి చంపారన్నారు. ఏప్రిల్ 22న ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, అమ్మనబ్రోలు కు చెందిన టిడిపి నేత వీరయ్య చౌదరిని ప్రత్యర్థులు చంపారని తెలిపారు. 11-3-2025న విజయనగరం జిల్లా లో దేవి అనే ఒక ఎస్ఐని ఒక యువకుడు మద్యం మత్తులో జుట్టు పట్టుకొని లాగాడన్నారు. 8-2-2025న ప్రకాశం జిల్లా దొనకొండ మండలం, ఇండ్ల చెరువు గ్రామం లో మద్యం మత్తులో మరియ దాస్ తన తండ్రి యేసును రంపంతో కోసి చంపాడన్నారు. 24-1-2025న ఆలూరు మండలం,అరికెర గ్రామం లో ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను కండ్లల్లో కారం చల్లి వేట కొడవళ్ళతో నరికి చంపారని తెలిపారు. 6-1-2025న పులివెందుల నియోజక వర్గం, తోండూరు మండలం, తుమ్మల పల్లి గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డి మద్యం మత్తులో భార్య శ్రీలక్ష్మిని ,కుమార్తె గంగోత్రిని నరికి చంపాడన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే కొండవీటి చాంతాడు అవుతుందన్నారు. నేర చరిత్ర గల ఎమ్మెల్యే లలో ఆంధ్ర ప్రదేశ్ నెంబర్ 1 స్థానం లో ఉంది.79 శాతం మంది ఎమ్మెల్యే లకు నేర చరిత్ర ఉందన్నారు. పరిస్థితి ఇలా వుంటే అంతా బాగుంది, స్వర్ణాంధ్ర, సంతోష ఆంధ్ర, సంపద ఆంధ్ర అంటూ ముఖ్య మంత్రి డైలాగులు చెబుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా డైలాగులు మానుకొని, అమరావతి భజన తగ్గించుకొని శాంతి భద్రతల మీద దృష్టి సారించాలని తులసి రెడ్డి సూచించారు. అలాగే లక్ష్మి నారాయణను చంపిన వారిని పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

లక్ష్మి నారాయణ హత్య దిగ్భ్రాంతికరం

కర్నూల్ జిల్లా,ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త, మాజీ జెడ్పిటిసి చిప్పగిరి లక్ష్మి నారాయణ ఆదివారం హత్యకు గురి కావడం తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను కలిగించిందని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు లక్ష్మి నారాయణ చాలా ఉత్తముడని,కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణతో, అంకిత భావంతో కృషి చేశాడని కొనియాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర విజయవంతానికి ఎంతో కృషి చేశారన్నారు. హంతకులను పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని తులసి రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. లక్ష్మి నారాయణ పవిత్రాత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతిని ప్రకటించారు.

రేపటి నుండి మహాభారత యజ్ఞం

విశాలాంధ్ర-రామాపురం: మండల కేంద్రంలో రేపటినుండి మహాయభారత యజ్ఞం ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు ఎం.రమేష్‌రెడ్డి, ఏ.నాగభూషణ్‌రెడ్డి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మహాభారత యజ్ఞం జరిగే ప్రాంతంలో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి సస్యమంగా ఉంటుందని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని ప్రతిదీ మండలంలోని 13గ్రామాల ప్రజానీకం కాకుండా వీరబల్లి, రాయచోటి, లక్కిరెడ్డిపల్లి మండలాల ప్రజలు మహాభారత తజ్ఞానికి హాజరవుతుంటారు. మహాభారతంలోని 18పర్వాలు పగల హరికథ రూపంలో రాత్రులు నాటక రూపంలో ప్రజలను అలరిస్తుంటారు. మహాభారత యజ్ఞం ప్రారంభానికి ముందు భారతంలోనే శ్రీకృష్ణుడు పంచపాండవులు ద్రౌపతి విగ్రహాలను మండలంలో ఊరేగింపు చేసి మాహాభారత యజ్ఞం జరుపు ప్రాంగణంలో ఉంచి పూజలు చేసి మహాభారతం ప్రారంభిస్తారు.

కుట్టు శిక్షణ ద్వారా ఉపాధి

- అర్హత సాధించిన 600 మంది
- మొదటి విడతలో 140 మందికి అవకాశం
- ఎమ్మెల్యే చైతన్యచే శిక్షణా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కమలాపురం పట్టణ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఉన్న రైతుసేవా కేంద్రంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ కుట్టు శిక్షణ మహిళలు ఆర్థికంగా బలపడేందుకు దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ఈ అవకాశాన్ని కల్పించి ఇక్కడ మొత్తంగా 600మందికి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. తొలి విడతలో 140 మందికి శిక్షణ అందుతుందని ఎమ్మెల్యే వివరించారు. తొలి నుండి తెదేపా బీసీలకు అండగా నిలుస్తోందని ఆ నేపథ్యంలోనే బీసీల అభ్యున్నతికి అనేక సంస్కరణలు తేవడం జరిగిందని చైతన్య గుర్తుచేశారు. ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన చైతన్య

కమలాపురం మండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ యల్లమ్మ (హేలాంబా) తల్లి తిరుణాల నేపథ్యంలో సోమవారం జరిగిన సీనియర్ కేటగిరీ వృషభరాజములచే బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే చైతన్యరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎడ్లను ఆసక్తిగా పరిశీలించి వాటి వివరాలను యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఎడ్లు ఇదివరకు ఎన్ని పోటీలలో పాల్గొన్నది సాధించిన బహుమతులపై చైతన్య ఆరా తీశారు. అంతకుముందు ఎమ్మెల్యే అమ్మ వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే పుత్తాకు హేలాంబా తల్లి ఆశీస్సులు తప్పక లభిస్తాయని అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తోట రవీంద్రతో పాటు కూటమి శ్రేణులు, ఒంగోలు జాతి పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైవియు డిగ్రీ పరీక్షలు షురూ.. వీసీ అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కడప వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బీఏ, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ,బీకాం, బ్యాచిరల్ ఆఫ్ వొకేషనల్ 2,4,6సెమిస్టర్ల పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు 80 కళాశాల నుంచి 55 కేంద్రాలలో 25,892 మంది విద్యార్థులు రాస్తున్నారు. కడపలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల, స్పిరిట్స్ డిగ్రీ కళాశాల కేంద్రాలను విశ్వవిద్యాలయవైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాస రావు , వైవీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కేఎస్వీ కృష్ణారావు తనిఖీ చేశారు. వీసీ విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. విద్యార్థులకు ఏ అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాళ్లకు సూచించారు. ఈ సందర్భంగా పరీక్షల నియంత్రణ అధికారి ఆశ్చర్య కేఎస్వి కృష్ణారావు మాట్లాడుతూ పరీక్షలు ఈ నెల 24వ తేదీ వరకు ఉంటాయన్నారు. ఉపకులపతి ఆదేశాల మేరకు పరీక్షలలో ప్రతి కేంద్రానికి అబ్జర్వర్లను నియమించామని, అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తాయన్నారు.

శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో వీడ్కోలు కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ చివరి సంవత్సరం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సోమవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ రంగం అత్యధికులకు ఉపాధి కనిపిస్తున్నదని ప్రభుత్వ రంగ సంస్థలైన ఆల్ ఇండియా రేడియో, రైల్వే శాఖ, హాల్, ఎన్‌టిపిసి, ఆయిల్ ఇండియా కార్పొరేషన్ వంటి ప్రభుత్వ సంస్థలతో పాటు డ్రోన్, మానవ రహిత విమాన రంగంలో పరిశోధనల ఫలితాలతో అత్యధికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని వివరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు వీడ్కోలు పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ, పాలిటెక్నిక్ విభాగాధిపతి వి.ప్రతాపరావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధన కోసం ఎన్ఎమ్‌యుఎ అమరణ దీక్ష

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ఏపీఎస్ ఆర్టీసీ డిపో కార్యాలయం ఎదుట సోమవారం డిమాండ్ల సాధన కోసం ఎన్ఎమ్‌యుఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పిఎస్ఎన్ రావు, డిపో చైర్మన్ జివి రమణ, సిపిఎస్ డెలిగేట్ రామలింగారెడ్డి, రీజనల్ కమిటీ మెంబరు ఈశ్వరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్ఎమ్ రెడ్డిల ఆధ్వర్యంలో అమరణ దీక్షలు చేపట్టింది. ఈ సందర్భంగా వారి డిమాండ్లను వివరించారు. ఉద్యోగుల ఉద్యోగ భద్రతా సర్క్యులర్ 1/2019 అన్ని డిపోలలో వెంటనే అమలు చేయాలి, అక్రమ సస్పెన్షన్స్, రిమూవులను ఆపాలి, గత నాలుగుసంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలి, మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీ.వో. ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలి, ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని కొనసాగించాలి, ఏపీఎస్ ఆర్టీసీ మాదిరిగానే క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలి, 114జివోలో పొందు పరచిన మేరకు నైట్ అవుట్ అలవెన్సును 150 రూ?ల నుండి 400 రూ?లకు పెంచాలి, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వము లేదా సంస్థ ద్వారా మాత్రమే కొనాలి, అనారోగ్యంతో భాద పడుతున్న ఉద్యోగులకు ఓ. డీ. లను కేటాయించాలి, ఉద్యోగుల అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలి. గ్యారేజి ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి, డబుల్ డ్యూటీల అమౌంటును పెంచాలి, నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి,- ఆఫీస్ సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి. పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలి, ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈఓఎల్ మంజూరు చేయాలి, రిటైర్డ్ ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణాలను అనుమతించాలి, అన్కాల్ డ్రైవర్ సమస్యలను పరిష్కరించాలి, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ పరంగా జీతాలు చెల్లించాలి, డిస్టేషన్లను యధావిధిగా కొనసాగించాలన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని వారు ఆశాభావం వ్యక్తంచేశారు. లేనిపక్షంలో దీక్షలను మరింత ఉధృతం చేస్తామని వారు పిలుపునిచ్చారు.